శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మాజీ మంత్రి కొప్పుల

ధర్మపురి, జనవరి19: శ్రీశైలం మల్లికార్జున స్వామిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారు, అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మాజీ మంత్రికి ఆలయ సిబ్బంది, అర్చకులు ఘన స్వాగ తం పలికారు. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందించారు.

ఆలయాలకు విరాళం

కొడిమ్యాల, జనవరి 19 : కొడిమ్యాల లక్ష్మీవేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి మార్గం వెంకటేశం-విజయ శాశ్వత చందాదారులుగా రూ. 25 వేల 516 ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు అందజేశారు. చెప్యాల శివాలయం చుట్టూ స్టీల్ రెయిలింగ్ పనులకు చెందిన గుజ్జుల సుధీర్‌రెడ్డి-శ్యామల దంపతులు రూ.లక్ష విరాళం అందించారు. ఇక్కడ ఎంపీటీసీ మల్లారెడ్డి, బుచ్చిరాములు. నవీన్, ప్రవీణ్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

మమేకమవుతూ.. సమస్యలు వింటూ..

- 'గుడ్ మార్నింగ్ కోరుట్ల'లో భాగంగా వెల్లుల్లలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పర్యటన
- పలువురికి వైద్య సహాయం

మెట్‌పల్లిరూరల్, జనవరి 19: ప్రతినిత్యం ప్రజలతో మమేమకమవుతూ.. వారి సమస్యలు వింటూ ముందుకు సాగుతున్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. 'గుడ్ మార్నింగ్ కోరుట్ల' కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తూ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పర్యటించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు. ఈమే రకు శుక్రవారం మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రధాన వీధుల్లో ప్రజలను పలుకరి స్తూ వారి సమస్యలను విన్నారు. మురుగు కాలువ, సీసీ రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులను ఆదేశించా రు. పెద్ద చెరువు తూము చెత్తాచెదారంతో నిండిపోయి పంట పొలాలకు నీరు సరఫరా కావడం లేదని రైతులు తెలుపగా, ఇరిగేషన్ డీఈతో ఫోన్‌లో మాట్లాడి తూము వద్ద చెత్తను తొలగిం చి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జగ్గసాగర్ నుంచి పలువురు వైద్య సహాయం కోసం రాగా వైద్య సేవలందించారు. ఇక్కడ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, మురళీధర్‌రెడ్డి, మారుతిగౌడ్, నరేశ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, జనవరి 19 : యూసుఫ్ నగర్‌లో ఇటీవల పతంగి ఈశ్వరి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో విద్యుత్ శాఖ మంజూరు చేసిన రూ.5లక్షల చెక్కును ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల శుక్రవారం అందజేశారు. విద్యుత్ శాఖ ఏడీ అంజన్‌రావు, ఏఈ శ్రీనివాస్, నాయకులు ప్రదీప్, సురేశ్‌గౌడ్, ప్రణీత్, రాజేందర్, హన్మాండ్లు ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో మురికి కాలువను పరిశీలిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

సమస్యలు పరిష్కరించాలి

మెట్‌పల్లిరూరల్, జనవరి 19: వివిధ గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుట్ల ఎమ్మె ల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులకు సూచించరారు. శుక్రవారం మెట్‌పల్లి మండల పరిషత్‌లో విద్యుత్ అధికారులతో సమావేశమయ్యారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వెంటనే మరమ్మతు చేయించాలని సూచించారు. ట్రాన్స్‌కో మెట్‌పల్లి డీఈ తిరుపతి, ఏడీఈలు మనోహర్, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

తరగతి గదులకు భూమిపూజ

కథలాపూర్, జనవరి 19: చింతకుంట జడ్పీ స్కూల్‌లో శుక్రవారం జ డ్పీ స్పెషల్ గ్రాంట్ నిధులు రూ. 20 లక్షలతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి జడ్పీటీసీ నాగం భూమయ్య భూమిపూజ చేశారు. ఇక్కడ సర్పంచ్ హేమలత, మల్లేశ్, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశ్, రాజం, విండో డైరెక్టర్లు శంకర్, రాజారెడ్డి, నాయకులు రవీందర్, అంజయ్య, రాజేశ్, తిరుపతిరెడ్డి, గంగారాం, శ్రీనివాస్, బక్కన్న, గంగారాజం పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మేడిపల్లి, జనవరి 19 : కల్వకోటలో శుక్రవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పోషణ్ అభియాన్, పిల్లలకు అ న్నప్రాసన, అక్షరాభ్యాసం, ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఇక్కడ సర్పంచ్ ఆదె హన్మక్క, ఎంపీటీసీ ఆదె రాజన్న, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, కార్యదర్శి ప్రవీణ్, మాజీ సర్పంచ్ లక్ష్మీరాజం ఉన్నారు.

కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, జనవరి 19 : ఎర్రందిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు 82మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 35 మం దిని ఆపరేషన్ కోసం రేకుర్తికి ప్రత్యేక బస్సులో తరలించారు. ఇక్కడ ఎస్ఐ ఉమాసాగర్, క్లబ్ డివిజన్ అధ్యక్షుడు శివశ్రీనివాస్, జోనల్ చైర్మన్ మురళి, సర్పంచ్ లక్షణ, కార్యదర్శి రాజశేఖర్, చిన్నారెడ్డి, సుమన్, రమేశ్, భూమేశ్, మోహన్, రాజేందర్, గంగాధర్ ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

కోరుట్ల, జనవరి 19: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పా టించాలని కోరుట్ల ఎంవీఐ రంజిత్‌రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని రవాణా శాఖ యూనిట్ ఆఫీసు వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. భద్రతా వారోత్సవా ల స్టిక్కర్లను వాహనాలకు అతికించారు.

వ్యాసరచన, వాలీబాల్ పోటీలు

పెగడపల్లి, జనవరి 19: పెగడపల్లి, ఏడుమోటలపల్లిలో శుక్రవారం విద్యార్థులకు ఎన్‌వైసీ ఆధ్వర్యంలో వ్యాసరచన, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వివేకానంద 161వ జయంతి సందర్భంగా యువజన వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఎన్‌వైసీ సభ్యులు తెలిపారు. విజేతలకు అధికారులు, నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్ ఉన్నారు.

29న ఎస్ఎంసీ ఎన్నికలు

జగిత్యాల టౌన్, జనవరి 19 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాకమిటీలకు ఎన్నికలు ఈ నెల 29న నిర్వహించనున్నట్లు డీఈవో జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. జిల్లాలోని (ప్రభుత్వ, ఎల్‌బీ, ఎయిడెడ్, టీఎస్ మో డల్ స్కూల్స్, కేజీబీవీ, యూఆర్ఎస్) అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నోటీసు బోర్డుపై ప్రకటించాలని సూచించారు. ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులంద రూ పోటీకి అర్హులుగా పేర్కొన్నారు.

లారీ యజమానుల ధర్నా

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 19: లారీల పార్కింగ్‌కు స్థలం కేటాయించాలని లారీ యజమానులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల విరూపాక్షి గార్డెన్ ఎదుట గతంలో లారీలను పార్క్ చేసుకునే వా ళ్లమని, అక్కడ అమరవీరుల స్తూపాన్ని నిర్మించడంతో లారీలు నిలుపేందుకు ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రభుత్వం స్థలం మంజూరు చేయాలని కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందచేశారు.

మాటుకాలువ మత్తడి ధ్వంసం

కోరుట్ల రూరల్, జనవరి 19 : కల్లూరులోని పాలకుంట చెరువుకు మాటుకాలువ వాగుపై నిర్మించిన మత్తడిని గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం ధ్వంసం చేశాడు. ఈ మత్తడి ద్వారా పాలకుంట చెరువుకు చేరుతున్నది. ధ్వంసంతో నీరు వృథాగా వాగులోకి వెళ్తున్నదని రైతులు చెప్పారు.

మెరుగైన పాలన కోసమే జీపీ భవనాల నిర్మాణం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్/ధర్మపురి రూరల్, జనవరి19: మెరుగైన పాలన కోసమే జీపీ భవనాలు నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌అన్నారు. శుక్రవారం ఎండపెల్లి మండ లం కొండాపూర్‌లో నిర్మించిన జీపీ భవనాన్ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. ఎంపీపీ లక్ష్మి, ధర్మపురి, వెల్గటూర్, గొల్లపెల్లి మండలాల పార్టీ అధ్యక్షుల్లు దినేశ్, శైలేందర్‌రెడ్డి, నిశాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.



కొండాపూర్‌లో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

విప్‌ను కలిసిన పీఆర్టీయూ నేతలు

జగిత్యాల టౌన్, జనవరి 19 : జగిత్యాల కలెక్టర్ క్యాంపు ఆఫీసు ఆవరణలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను పీఆర్టీయూ నాయకులు కలిసి పీఆర్టీయూ డైరీని అందించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్ రెడ్డి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరందించేందుకు చర్యలు

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- నర్సింహులపల్లి కాలువలో పూడికతీత పనుల పరిశీలన

సారంగాపూర్, జనవరి19: చివరి ఆయకట్టుకు సాగునీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. కాలువల్లో పూడిక పేరుకుపోయిందని సమస్యను పరిష్కరించాలని ఇటీవల రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా .. స్పందించిన ఆయన కాలువల్లో పూడిక పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మే రకు బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి కె నాల్ నుంచి కొల్వాయి వరకు కాలువలో పూడిక పనులు చేపట్టగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. చివరి ఆయకట్టుకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సారంగాపూర్ మండలం పోసానికుంటను పరిశీలించి కుం టలోకి కెనాల్ నుంచి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈని ఆదేశించారు. ఇక్కడ ఎస్సారెస్పీ డీఈ చక్రునాయక్, ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ పద్మ-రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రావు, విండో చైర్మన్ నవీన్‌రావు, పార్టీ అధ్యక్షుడు సుభాష్ ఉన్నారు.

బీర్‌పూర్ కాలువ పూడికతీత పనులు పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కొనసాగుతున్న వేద పారాయణం

ధర్మపురి,జనవరి19: ధర్మపురి నృసింం హుడి సన్నిధిలో హైదరాబాద్‌కు చెందిన శ్రీప్రేమిక వరద వేద పరిపాలన సభ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కేదారి ఘనాపాటి పర్యవేక్షణలో వేద పారాయణం గురువారం ప్రారంభమైంది. రెండో రోజైన శుక్రవారం 21 మంది వేద పం డితులు సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, రుగ్వేద హవనం, సామవేద పారాయణం, హోమాలను ఘనంగా నిర్వహించా రు. ఇక్కడ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యుడు రామ న్న, పండితులు బొజ్జ రమేశ్‌శర్మ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ధర్మపురి, జనవరి19: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్ సూచించారు. శుక్రవారం వెల్గటూర్ మండలం కోటిలింగాలలో న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు లీగల్ కౌన్సిల్ ఏర్పాటు చేశామని చెప్పారు.

ప్రొసీడింగ్స్ అందజేత

కొడిమ్యాల(మల్యాల) , జనవరి 19 : మల్యాల మండలం నూకపల్లికి చెందిన రైతు ఎనగందుల గంగయ్య ఇటీవలే మరణించగా రైతు బీమా ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల ప్రొసీడింగ్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం వారి ఇంటికి వెళ్లి నామిని వజ్రమ్మకు అందజేశారు. ఇక్కడ సర్పంచ్ మారంపెల్లి వజ్రమ్మ , గంగాధర్, తహసీల్దార్ మునీందర్, ఏవో చంద్రదీపక్, ఏఈవో ప్రశాంత్, నేతలు ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆనందరెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

జగిత్యాల టౌన్, జనవరి 19: అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా ఈ నెల 22 సెలవు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలు శుక్రవారం అదనపు కలెక్టర్ లత కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవయ్య, ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరేందర్‌రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, నేతలు రఘునందన్, రజనీకాంత్, శ్రీనివాసరావు ఉన్నారు.

జాగృతి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, జనవరి 19 : జగిత్యాల విద్యానగర్ రామాలయంలో 500 ఏండ్ల పోరాట చరిత్ర, ఆధ్యాత్మిక చింతనతో పాటు శ్రీరామచంద్రుడి విశేషాలతో కూడిన జాగృతి ప్రత్యేక సంచికను ఆర్డీవో నరసింహమూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. వేద పండితులు తిగుళ్ల విష్ణుశర్మ, నిర్వాహకులు భీమనాతి శంకర్, అశోక్‌రావు, పురుషోత్తం, డాక్టర్ వెంకటరాజిరెడ్డి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, పద్మాకర్, సిరిసిల్ల శ్రీనివాస్, పురుషోత్తమరావు, సంపూర్ణచారి, సూర్యం ఉన్నారు.

సద్దుమణిగిన వివాదం

ఇబ్రహీంపట్నం, జనవరి 19 : తిమ్మాపూర్‌లో ఇటీవల మూడు కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన ఘటన ఎట్టకేలకు సద్దుమణిగింది. తిమ్మాపూర్‌కు చెందిన గ్రామదేవతల రహదారి విషయంలో మూడు కుటుంబాలు సాంఘిక బహిష్కరణకు గురికాగా బాధితులు వీడీసీ సభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైన విషయం తెలిసిందే. శుక్రవారం వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు రోడ్డుపై రెండు గంటల పాటు బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామస్తులను శాంతింపజేసే యత్నం చేశారు. బహిష్కరణకు గురైన వారు, గ్రామస్తులను పిలిచి మా ట్లాడారు. గ్రామదేవతల వద్దకు వెళ్లేందుకు 4 ఫీట్ల రోడ్డు ఇచ్చేందుకు వా రు అంగీకరించడంతో గొడవ సద్దుమణిగింది.

డ్రైనేజీ నిర్మాణానికి సర్వే

సారంగాపూర్, జనవరి19: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ భూపతి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువ నిర్మాణానికి సర్వే చేపట్టారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 19: జిల్లాలో ఓటరు నమోదు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశించారు. ఓటరు నమోదు, ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపుల ఏర్పాటు, పెండింగ్ ఫారాల పరిష్కారం, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో శుక్రవారం వీసీ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహిచి మాట్లాడారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారిని ఓటరు జాబితాలో చేర్చేలా స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జనవరి 6న విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై ఈ నెల 22లోగా అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించి ఫిబ్రవరి 8న తుది జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈ నెల 21,22 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదులో బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ దివాకర, ఆర్డీవో నర్సింహమూర్తి, మధు, ఎన్నికల విభాగం తహసీల్దార్ హకీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల టౌన్, జనవరి 19 : జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ బాలికల దినోత్సవాలను కలెక్టర్ యాస్మిన్ బాషా శుక్రవారం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో మొదటి రోజున కలెక్టర్ షేక్ బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేసి, సంతకం చేశారు. అదనపు కలెక్టర్ లత, జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 19 : గణతంత్ర వేడుకలను అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. వేడుకల్లో వివిధ శాఖలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, పశు సంవర్ధక, ఉజ్వల, మహాలక్ష్మీ, పోషణ్ అభియాన్, ఖాదీ బండార్‌పై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్యం, వేదిక అలంకరణ, తాగు నీటి సౌకర్యం పై మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

22 వరకు ఓటు హక్కు నమోదుకు అవకాశం

జగిత్యాల, జనవరి 19 : ఈ నెల 22 వరకు అర్హులైన వారు ఓటు హక్కు నమోదుకు అవకాశం ఉందని జిల్లా స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. స్వీప్‌లో భాగంగా శుక్రవారం జగిత్యాల అల్ఫోర్స్, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలు, ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో కళాజాత బృందం ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడూతూ జనవరి 1వరకు 17 ఏండ్లు నిండి, 18వ సంవత్సరంలోకి అడుగిడిన వారు ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. స్వీప్ కమిటీ సభ్యుడ్లు శ్రీనివాస్, కళాకారులు పరశురాంగౌడ్, అశోక్, మల్లిక్‌తేజ, మహిపాల్, రాజేందర్ ఉన్నారు.

ఒలింపియాడ్‌లో మెరిసిన మానస విద్యార్థులు

జగిత్యాల, జనవరి 19 : జగిత్యాల మానస స్కూల్ ఎక్సెల్ బ్యాచ్ విద్యార్థులు యూనిఫైడ్ కౌన్సిల్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సైబర్ ఒలింపియాడ్‌లో సత్తా చాటారు. బొడ్డుపల్లి శిశిర్‌చంద్ర ఆల్ ఇండియా 640 ర్యాంకు తో టాపర్‌గా నిలిచాడు. రిశిత్ గౌడ్ 740, తోట హరికీర్తి 872, నవదీప్ 974, హాసిత 1170, గీతిక 1148 జాతీయ ర్యాంకులు సాధించడంపై ప్రిన్సిపాల్ రజితారావు హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్‌రావు, మౌనికారావు విద్యార్థులను అభినందించారు.

పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి

కోరుట్ల, జనవరి 19: పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్రాన్ని కోరారు. శుక్రవారం కోరుట్ల ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విరమణ ఉద్యోగులు ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని సంఘం కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు శివానందంతో కలిసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు ప్రదర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు పోస్ట్ కార్డు ద్వారా వినతిపత్రాలు పంపించనున్నట్లు తెలిపారు. కాఅసోసియేషన్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యాకూబ్, డివిజన్ కార్యదర్శి రాజ్‌మోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

పలువురికి తీవ్ర గాయాలు..

జగిత్యాల రూరల్, జనవరి19 : మండలంలోని పొలాస వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. శుక్రవారం రాత్రి పొలాస వద్ద గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న విజయపురి కాలనీకి చెందిన దయాల రమేశ్(30) అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల నుంచి నేరెళ్ల వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న అక్కనపల్లి బాబు కుమార్(ఓ దినపత్రిక విలేకరి), మరోవ్యక్తి సంఘటనను చూసి బైక్‌ను రోడ్డు పక్కన ఆపి గాయపడి రోడ్డుపై పడి ఉన్న వారిని పక్కకు జరిపారు. ఈక్రమంలో ధర్మపురి నుంచి జగిత్యాల వైపు అతివేగంగా వెళ్తున్న మరో ద్విచక్రవాహనం వీరిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నేరళ్లకు చెందిన బాబుకుమార్ కుడికాలు తెగిపడింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

CHANGE OF NAME

★Gandi Srinu, S/o. Rajalingam H.No. 11-53/3, Rudrangi Village & Mandal, Rajanna Sircilla Dist. T.S changed my Name as Gandi Srinivas S/o Gandi Rajalingam.
NTK-317633

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల, జనవరి 19 : సబ్‌స్టేషన్ల మరమ్మతు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు శుక్రవారం తెలిపారు. జగిత్యాల టౌన్-1 పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణానగర్, అరవిందనగర్, మార్కండేయ వీధి, టాక సంది, సాయిరాం నగర్, గోవింద్‌పల్లి, శ్రీరాం నగర్, వెంకట